క్లుప్తంగా

'అపోలో'లో ఉచిత వైద్య శిబిరం



నెల్లూరు(అర్బన్): బ్రెయిన్ స్ట్రోక్‌తో వచ్చే పక్ష వాతానికి సంబంధించిన ప్రతి నిమిషం ఎంతో విలువైందని, ఎంత త్వరగా రోగిని వైద్యుడి వద్దకు తీసుకెళ్తే అంత వేగంగా జయించొచ్చని అపోలో సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రి న్యూరాలజీ విభాగాధిపతి బిందుమేనన్, ఆస్పత్రి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్ పేర్కొన్నారు. ప్రపంచ స్ట్రోక్ దినోత్సవాన్ని పుర స్కరించుకొని నగరంలోని ఆస్పత్రిలో మంగళ వారం నిర్వహించిన ఉచిత న్యూరాలజీ వైద్యశి బిరానికి విశేష స్పందన లభించింది. పలువు రికి వైద్య పరీక్షలు చేసి మందులను అందజే శారు. న్యూరాలజీ వైద్యులు రష్మి, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

బ్రెయిన్‌స్ట్రోక్‌ను నివారిద్దాం



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వైద్యులు

నెల్లూరు(అర్బన్): ఒత్తిడి, ఆహార అలవాట్లతో వస్తున్న బ్రెయిన్ స్ట్రోక్‌ను నివారించుకుం దామని మెడికవర్ సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రి న్యూరాలజిస్ట్ దీక్షాంతి నారాయణ్, న్యూరోస ర్జన్ దినేష్ పేర్కొన్నారు. ప్రపంచ స్ట్రోక్ దినోత్స వాన్ని పురస్కరించుకొని నగరంలోని ఆస్ప త్రిలో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. తమ ఆస్ప త్రిలో ఉచిత స్ట్రోక్ క్లినిక్ వచ్చే నెలాఖరు వరకు అందుబాటులో ఉంటుందని చెప్పారు. ఉచిత కన్సల్టేషన్‌తో పాటు పరీక్షలపై 50 శాతం రాయితీని కల్పిస్తున్నామన్నారు. తొలుత దీనికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. న్యూరాలజిస్ట్ వైష్ణవి, సెంటర్ హెడ్ ధీరజ్, కేన్సర్ ఆస్పత్రి సెంటర్ హెడ్ బిందురెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

'ఆరోగ్య రక్ష' ప్రారంభం



నెల్లూరు సిటీ: గొల్లకందుకూరు, సజ్జాపురంలో నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమాన్ని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. టీడీపీ నేతలు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, దాట్ల చక్రవర్ధన్‌రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

పందుల పెంపకందారుల తరలింపు

బుచ్చిరెడ్డిపాళెం: బుచ్చిరెడ్డిపాళెం నగర పంచా యతీలో నెలకొన్న పందుల పెంపకందారుల తరలింపు విషయంలో చిక్కుముడి ఎట్టకేలకు వీడింది. ఎమ్మెల్యే సూచనల మేరకు నగర కమి షనర్ చంద్రశేఖర్‌రెడ్డి చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో వీరిని తరలించే ప్రక్రియను మంగళ వారం ప్రారంభించారు. మలిదేవి పక్కన నిరు పయోగంగా ఉన్న ఐసీడీఎస్ కార్యాలయంలో కొంత మందికి ఆవాసం కల్పించారు. జగనన్న కాలనీలో ఏడుగురికి ఇళ్ల పట్టాలను గతంలో మంజూరు చేసి ఉండటంతో వారిని అక్కడికి తరలించారు. బుచ్చిరెడ్డిపాళెం సమీప ప్రాం తాల్లో ఎకరా స్థలాన్ని త్వరలో కొనుగోలు చేసి వీరికి నివేశన స్థలాలను మంజూరు చేయను న్నామని తహసీల్దార్ వెంకటేశ్వర్లు పేర్కొ న్నారు. కాగా మరో ముగ్గురు తమ వద్ద పట్టా లున్నాయని చెప్పడంతో మంగలికట్టలో అల జడి నెలకొంది.

అధికారుల వైఖరి దారుణం

బుచ్చిరెడ్డిపాళెం: పట్టణంలోని గాంధీనగర్‌లో నివాసముంటున్న పందుల పెంపకందారు లను ఖాళీ చేయించే విషయంలో అధికారుల చర్యలు దారుణమని సీపీఎం జిల్లా నేత ముత్యాల గుర్నాథం ఆరోపించారు. పట్టణం లోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావే శంలో మంగళవారం ఆయన మాట్లాడారు. 30 ఏళ్లకుపైగా పందులను పెంచుకుంటూ జీవిస్తు న్నారని.. కాలక్రమేణ వారు వివిధ పనులు చేస్తున్నారని చెప్పారు. వీరిలో మార్పు తీసుకొచ్చి సక్రమంగా జీవించేలా ఏ ఒక్కరూ కృషి చేయలేదని ఆరోపించారు. ఎమ్మెల్యే చొరవ చూపి వీరికి స్థలాలను కేటాయించేలా చర్యలు చేపట్టాలని కోరారు. మల్లికార్జున, జానీబాషా తదితరులు పాల్గొన్నారు.

రోబోటిక్స్ వర్క్‌షాపులో 'గీతాంజలి' ప్రతిభ

కోవూరు: జేఎన్టీయూ పులివెందులలో నిర్వ హించిన రోబోటిక్స్ వర్క్‌షాపులో కోవూ రులోని గీతాంజలి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రథమ సంవత్సర బీటెక్ మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారు. రాజా, ప్రతాప్ ప్రథమ, ద్వితీయ బహుమతులను సాధించారు. వీరిని ప్రిన్సిపల్ సందీప్‌కుమార్ అభినందిం చారు. మెకానికల్ ఇంజినీరింగ్ విభాగా ధిపతి పద్మ శ్రావ్య, మురళీకృష్ణ, నీలిమ పాల్గొన్నారు.

నగరమా.. నరకమా..?



మూలాపేటలో దుర్భరంగా రోడ్డు



దైకస్ రోడ్డు వద్ద ప్రమాదభరితంగా..

- రోడ్లన్నీ గుంతలమయం
- రాకపోకలంటేనే హడల్
- తరచూ ప్రమాదాలు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

నెల్లూరు(బారకాసు): నగరంలోని రోడ్లు దుర్భరం గా మారాయి. రహదారులన్నీ గుంతలమయం కావడంతో రాకపోకలు సాగించాలంటేనే వాహ నచోదకులు హడలిపోతున్నారు. ఈ క్రమంలో ప్రమాదాలు నిరంతరం చోటుచేసుకుంటున్నా, అధి కారులు, ప్రజాప్రతినిధులు ఏ మాత్రం పట్టించుకో వడంలేదు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు మరిం త అధ్వానంగా తయారయ్యాయి. ప్రధాన రహదా రులతో పాటు చిన్న వీధుల్లోనూ ఇదే దుస్థితి.

నాణ్యత ప్రమాణాలు కరువు

కోట్లు వెచ్చించి రోడ్లను నిర్మించినా, వేసిన కొద్ది కాలానికే దెబ్బతింటున్నాయి. నాణ్యత ప్రమాణా లను పాటించకపోవడంతో ఈ దుస్థితి తలెత్తుతోం ది. ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి నగరంలో అధ్వానంగా మారిన రోడ్లను పునర్నిర్మించాల్సిన అవసరం ఎం తైనా ఉంది.

అడుగడుగునా గుంతలే..



పొదలకూరు రోడ్డులో అడుగడుగునా గుంతలు ఏర్పడ్డాయి. ఈ మార్గం మీదుగా పొదలకూరు, రాపూరు, సోమశిల తదితర ప్రాంతాలకు ఎంతో మంది నిరంతరం రాకపోకలు సాగిస్తుంటారు. అధ్వానంగా మారిన ఈ రహదారిపై ప్రయాణ మంటేనే పలువురు బెంబేలెత్తుతున్నారు.

వర్షం పడిందా.. అంతే



వేదాయపాళెంలోని జీఎన్టీ రోడ్డుపై పెద్ద గుంత ఏర్పడ టంతో ప్రమాదం పొంచి ఉం ది. వర్షం పడిన సమయాల్లో ఇక్కడ నీరు నిల్వ ఉంటోంది. ఫలితంగా రోడ్డు ఏదో.. గుం త ఏదో తెలుసుకోలేక వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

అన్ని చోట్లా ఇదే పరిస్థితి



- గాంధీనగర్ రోడ్డు అధ్వానంగా మారిం ది. గుంతలను తప్పించే క్రమంలో ద్వి చక్రవాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.
- మాగుంట లేఅవుట్, చిల్డ్రన్స్ పార్కు రోడ్డు, బీవీనగర్ ఎన్టీఆర్‌నగర్, ఎఫ్‌సీఐ కాలనీ నుంచి జాతీయ రహదారి వైపునకు వెళ్లే సిమెంట్ రోడ్డు కుంగింది. ఫలితంగా ఈ రోడ్లపై రాకపోకలు సాగించాలంటే ఫీట్లు చేయాల్సి వస్తోంది.

పక్షవాతంపై అవగాహన



మాట్లాడుతున్న సుజయ్

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): ప్రపంచ బ్రెయిన్ స్ట్రోక్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో పక్షవాతంపై అవగా హన కార్యక్రమాన్ని వివేకానంద వాకర్స్ అసోసియే షన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైన్ హాస్పిటల్ న్యూరాలజిస్ట్ సుజయ్ సదా మాట్లాడారు. మెదడుకు ఆక్సిజన్ సరఫరా మూడు నుంచి నాలుగు నిమిషాలు నిలి చిపోతే నరాలు చచ్చుబడి వ్యవస్థ నిర్వీర్యమవుతుం దని చెప్పారు. అసోసియేషన్ అధ్యక్షుడు సుబ్బరా జు, సెక్రటరీ స్వర్ణ రమేష్‌బాబు, ట్రెజరర్ జయ దేవ్, అసోసియేషన్ వ్యవస్థాపకుడు మేకల నరేం ద్రరెడ్డి, వాకర్స్ మాజీ గవర్నర్ రాఘవేంద్రశెట్టి, చింతల అమరేంద్రరెడ్డి, గోపీనాథ్, చంద్రమౌళి, పొన్నం రవిచంద్ర, ప్రసాద్ తదితరులు పాల్గొ న్నారు

పాఠశాల మైదానంలో బాణసంచా విక్రయాలా..?

నెల్లూరు (టౌన్): పాఠశాల పక్కన మైదానంలో బాణసంచా దుకాణాలకు అనుమతివ్వడమేమి టని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరేంద్ర ప్రశ్నిం చారు. బాణసంచా దుకాణాల ఏర్పాటుపై స్టోన్ హౌస్‌పేటలోని ఆరెస్సార్ స్కూల్ మైదానంలో ఆందోళనను మంగళవారం చేపట్టారు. నేతలు చరణ్, విష్ణు, జీవన్, పవన్ పాల్గొన్నారు.



ఎస్ఎఫ్ఐ నేతల ఆందోళన

నెల్లూరు(వీఆర్సీసెంటర్): ఆరెస్సార్ స్కూల్ ప్రాంగ ణంలో ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాలను ఎత్తేయాలని డీఐఎఫ్ఐ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు నెల్లూరు అర్బన్ డిప్యూటీ తహసీల్దార్ నాగలక్ష్మికి వినతిపత్రాన్ని అందజేశారు. డీఐవైఎఫ్ఐ నగర కార్యదర్శి నరసింహ, నగర కమిటీ సభ్యులు వెంకటేష్, సుబ్బరాయుడు, చిన్నా, రాజేష్, సురేంద్ర, అశోక్, శ్రీనివాస్, మధు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమావేశం

నెల్లూరు సిటీ: ఆర్టీసీలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన వారు నగరంలోని ప్రధాన బస్టాండ్ వద్ద సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఆర్టీసీ రిటైర్డ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆర్ఓడబ్ల్యూ ఏ) సభ్యులుగా ఉండి విభేదించి నూతన అసోసి యేషన్ ఏర్పాటుకు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఆర్టీసీ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ రిటైర్డ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ సొసైటీ నమోదుకు యత్నిస్తున్నామని సభ్యులు తెలిపారు. విశ్రాంత ఈడీ శేషగిరిరావు, జగ దీష్‌బాబు, జోన్ – 3 ఈడీ గిడుగు వెంకటేశ్వరరావు, సీతారామ్, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రోగులకు పౌష్టికాహార కిట్ల పంపిణీ

నెల్లూరు(బృందావనం): కొండాయపాళెం రోడ్డులోని అబైడింగ్ హోప్ ట్రస్ట్‌లో 200 మందికి రూ.1500 విలువజేసే పౌష్టికాహార కిట్లను ట్రస్ట్ చైర్మన్ టైటస్ నిర్మల్‌కుమార్ ఆధ్వర్యంలో మంగ ళవారం పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా సెట్నెల్ సీఈఓ శ్రీనివాసరావు హాజరయ్యారు. జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ ఉషాకిరణ్, మరియమ్మ, తంబురాజు, క్రాంతికుమార్, డేవిడ్ లివింగ్‌స్టన్, రూత్, శశిదేవి, హేమేంద్ర తదితరులు పాల్గొ న్నారు.

ఆయుర్వేదం దేవ వైద్య శాస్త్రం



నెల్లూరు(బృందావనం): ఆయుర్వేదం దేవ వైద్య శాస్త్రమని జిల్లా ఆయుష్ డీఎంఓ గోవిందయ్య తెలి పారు. బాలాజీనగర్‌లోని ఇట్టీ బిట్టీ స్కూల్ ప్రాంగ ణంలో ధన్వంతరి హోమం, లక్ష్మీ పూజను మహర్షి యోగా సెంటర్ నిర్వాహకులు ముత్యాల రవీంద్ర, అనూరాధ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించా రు. డాక్టర్ గోవిందయ్య, గీతా వైభవ్ ట్రస్ట్ చైర్మన్ న జీర్‌బాషా, జయప్రకాష్ తదితరులను సత్కరించారు.

నరకాసురవధ నేడు

నెల్లూరు(బృందావనం): నరకచతుర్దశిని పుర స్కరించుకొని నగరంలోని తల్పగిరి రంగనా థస్వామి దేవస్థానంలో నరకాసురవధను బుధవారం సాయంత్రం నిర్వహించను న్నామని ఈఓ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మన్ మంచికంటి శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీపావళిని పురస్కరించుకొని శ్రీదేవీ, భూదేవీ సమేత రంగనాథస్వామికి తిరుమంజనం, పేట ఉత్సవాన్ని గురువారం నిర్వహించ నున్నామని పేర్కొన్నారు. భక్తులు తరలి రావాలని కోరారు.

అవగాహనతో బ్రెయిన్‌స్ట్రోక్‌కు చెక్



మాట్లాడుతున్న ఎనెల్ వైద్యులు

నెల్లూరు(అర్బన్): అవగాహన పెంపొందించు కొని తగు జాగ్రత్తలు పాటించడం ద్వారా బ్రెయిన్ స్ట్రోక్‌కు చెక్ పెట్టొచ్చని న్యూరాలజి స్టులు కుంకాల లావణ్య, హరిత పేర్కొన్నారు. ప్రపంచ స్ట్రోక్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాగుంట లేఅవుట్లోని ఎనెల్ ఆస్పత్రిలో రోగులు, వారి బంధువులకు అవగాహన కార్యక్రమం, ఉచిత వైద్యశిబిరాన్ని మంగళ వారం నిర్వహించారు. స్ట్రోక్ వచ్చినప్పుడు లక్ష ణాలు, వచ్చాక పాటించాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు.

టీడీపీ కక్షసాధింపు చర్యలు

నెల్లూరు(క్రైమ్): వైఎస్సార్ విద్యార్థి విభాగ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌పై టీడీపీ నేతలు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు. 2022లో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్నం కేసులో తొమ్మిదో నిందితు డిగా ఉన్న ప్రభాకర్‌ను అరెస్ట్ చేయాలంటూ వేదాయపాళెం పోలీసులపై టీడీపీ నేతలు ఒత్తిడి తీసుకొచ్చారు. దీంతో పోలీసులు ఆయన్ను మంగళవారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చారు. గత ఎన్నికల్లో వైఎస్సార్ కాం గ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి విజయానికి గానూ ప్రచారంలో ప్రభాకర్ పాలుపంచుకున్నారు. రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే అరెస్ట్ చేశారని పార్టీ శ్రేణులు ఆరోపిస్తున్నారు.

డీఈఓకు సత్కారం



నెల్లూరు (టౌన్): నగరంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈఓ బాలాజీరావును కర స్పాండెంట్లు ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకం గా మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ను ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రైవేట్ స్కూళ్ల కరస్పాండెంట్లు ఎదుర్కొం టున్న సమస్యలను డీఈఓకు వివరించారు. అప్సా జిల్లా అధ్యక్షుడు కర్తం ప్రతాప్‌రెడ్డి, నేతలు, కరస్పాండెంట్లు కిషోర్, అలీ, సుబ్బయ్య, కొండారెడ్డి, రాజేష్, రమణ కుమార్, సుధాకర్, పీవీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ బహిరంగ ప్రజావేదిక



నెల్లూరు సిటీ: ఉపాధి పనులకు సంబంధించి రూరల్ మండలంలో రూ.2.23 లక్షల రికవరీకి డ్వామా పీడీ గంగాభవానీ ఆదేశించారు. నగరం లోని ఎంపీడీఓ కార్యాలయంలో సామాజిక తనిఖీ బహిరంగ ప్రజావేదికను మంగళవారం నిర్వహిం చారు. దేవరపాళెం పంచాయతీలో రూ.3100, దొం తాలిలో రూ.6383, కలివెలపాళెంలో రూ.ఆరు వేలు, కందమూరులో రూ.8114, పాతవెల్లంటిలో రూ.2768ను ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్ల నుంచి రికవరీ చేయాలని ఆదేశించారు.

కొత్త వెల్లంటిలో రూ.1,23,547 రికవరీ

కొత్తవెల్లంటి పంచాయతీలో మినీగోకులం షెడ్ నిర్మాణానికి వెటర్నరీ డిపార్ట్‌మెంట్ నుంచి రూ.70 వేలు, మిగిలిన మొత్తాన్ని ఉపాధి ద్వారా అం దజేశారు. అయితే లబ్ధిదారుడి స్థలంలో కాకుండా మరో చోట నిర్మించడంతో ఈ మొత్తాన్ని సదరు వ్యక్తి నుంచి రికవరీ చేయాలని ఆదేశించారు. ములుమూడిలో రూ.33,773, ఉప్పుటూరులో రూ.38,574 మొత్తంతో రైతుల కాలువ పనులను పూర్తి చేశారు. అయితే కాలువను పూడ్చి ఉండ టాన్ని అధికారులు గుర్తించారు. ఈ పనులకు సం బంధించిన రికవరీకి ఆదేశించారు. డీపీఓ విజయల క్ష్మి, ఏపీఓ శంకర్‌నారాయణ, ఎంపీపీ విజయ కుమార్, వైస్ ఎంపీపీ రవీంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గొల్లకందుకూరులో 'పొలం పిలుస్తోంది'



నెల్లూరు సిటీ: ఎనభై శాతం కంటే ఎక్కువగా మొలక ఉన్న విత్తనాలనే వినియోగించాలని నెల్లూరు వ్యవసాయ సహాయ సంచాలకుడు శ్రీని వాసులు పేర్కొన్నారు. గొల్లకందుకూరు, వెల్లంటి గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన పొలం పిలు స్తోంది కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. అధీకృ త సంస్థల నుంచే విత్తనాలను కొనుగోలు చేయాలని కోరారు. విత్తనాల కొనుగోలుకు సంబం ధించిన బిల్లును తప్పక పొంది, భద్రపర్చుకో వాలని కోరారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎకరా వరి పంటకు రూ.168 ప్రీమియాన్ని చెల్లిస్తే, రూ.42 వేల బీమా సౌకర్యం వర్తించనుందని వివ రించారు. మండల వ్యవసాయాధికారి నాగమోహ న్ తదితరులు పాల్గొన్నారు.

నర్సులకు అండగా ఏపీజీఈఏ



పుష్పగుచ్ఛమిస్తున్న నర్సింగ్ అసోసియేషన్ నేతలు

నెల్లూరు(అర్బన్): జిల్లాలోని నర్సుల సమస్యల పరి ష్కారానికి ఏపీజీఈఏ అండగా ఉంటుందని ఏపీ నర్సింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు సత్యవతి పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన నర్సింగ్ ఎన్నికల్లో తమకు మద్దతు తెలిపి విజయా నికి కృషి చేసినందుకు గానూ నగరంలోని ఏపీజీ ఈఏ కార్యాలయంలో నేతలను నర్సింగ్ అసోసి యేషన్ నాయకులు మంగళవారం కలిసి పుష్ప గుచ్ఛాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏపీజీ ఈఏ రాష్ట్ర నేతలు చొప్పా రవీంద్రబాబు, రమణారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుధాకర్‌రెడ్డి, రామ్‌ప్రసాద్, మల్లికార్జున తదితరులకు కృతజ్ఞతలను తెలియ జేశారు. నర్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి వసుం ధర, కార్యవర్గ సభ్యులు సుమతి, అరుణకుమారి, రాధ, లక్ష్మి, నిర్మలజ్యోతి, విజయమ్మ పాల్గొన్నారు.

బియ్యం ఎగుమతులకు అవకాశం కల్పించరూ..



నెల్లూరు రూరల్: కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ల ద్వారా బియ్యం ఎగుమతులు జరిగేలా చూడాలని నెల్లూరు జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ నేతలు కోరారు. ఈ మేరకు నగరంలోని జర్నలిస్ట్ భవన్‌లో విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యద ర్శులు రంగయ్యనాయుడు, మునగ నాగేశ్వరరావు మంగళవారం మాట్లాడారు. చెన్నై, ట్యూటికోరిన్ పోర్టుల ద్వారా బియ్యం ఎగుమతవుతోందని, అక్క డికి తరలించాలంటే ఖర్చులు విపరీతంగా పెరు గుతాయని చెప్పారు. ఈ క్రమంలో కృష్ణపట్నం పోర్టు ద్వారా ఎగుమతులు జరిగేలా చర్యలు చేప ట్టాలని కోరారు.

పారిశుధ్య పనుల పరిశీలన



నెల్లూరు(బారకాసు): నగరంలోని వివిధ ప్రాం తాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను నగరపా లక సంస్థ ఆరోగ్యాధికారి చైతన్య మంగళవారం పరి శీలించారు. నగరంలోని 15, 16, 17, 45, 53, 54వ డివిజన్ల పరిధిలో గల బాలాజీనగర్, ముత్తుకూరు రోడ్డు, మినీబైపాస్, రంగనాయకులపేట తదితర ప్రాంతాల్లో జరుగుతున్న రహదారుల పరిశుభ్రత, కాలువలు, డివైడర్ల వద్ద మట్టి, చెత్త, పూడికతీత తదితర పనులను పర్యవేక్షించారు.

పనులు సాగవు.. ఇక్కట్లు తీరవు




పనుల కారణంగా మూసేసిన రోడ్డు

- జరుగుతూనే ఉన్న భూగర్భ డ్రైనేజీ వర్క్స్
- నెల రోజులుగా ప్రధాన రోడ్డు మార్గం మూసివేత

నెల్లూరు(వీఆర్సీసెంటర్): భూగర్భ డ్రైనేజీ పనుల పేరిట నెల రోజులుగా ప్రధాన రోడ్డు మార్గాన్ని మూసేయడంతో వేలాది మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంకటేశ్వరపురంలోని ప్రధాన రోడ్డు మార్గంలో ఈ తంతు నడుస్తోంది. ఫలితంగా ఒకే దారిలో వాహనాలు రాకపోకలు సాగించాల్సి వస్తోంది. దీంతో వాహనదారుల అవ స్థలు వర్ణనాతీతమవుతున్నాయి. గత ఆదివారం ముగ్గురు వాహనచోదకులు ప్రమాదాలకు గురై గాయపడ్డారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి రోడ్డు మార్గాన్ని పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు.

కిడ్నీ మార్పిడి మహిళకు కాన్పు

నెల్లూరు(అర్బన్): కిడ్నీ మార్పిడి జరిగినా ఓ మహిళ రిస్క్‌ను భరించి గర్భం దాల్చి పండంటి బిడ్డకు తమ ఆస్పత్రిలో జన్మనిచ్చారని నారాయణ స్పెషాల్టీ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ హరి ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆస్పత్రిలో మంగళ వారం నిర్వహించిన సమావేశంలో వివరాలను ఆయన తెలియజేశారు. కిడ్నీ మార్పిడి అనంతరం మహిళలు గర్భం దాల్చి బిడ్డను కనడం అత్యంత అరుదని చెప్పారు. అనంతరం నెఫ్రాలజిస్ట్ కొల్లా ప్రవీణ్‌కుమార్ మాట్లాడారు. కిడ్నీ సమస్యతో తమ ఆస్పత్రికి పదేళ్ల క్రితం ఈమె వచ్చారని, డయాలసిస్ అనంతరం కిడ్నీని తల్లి దానం చేయగా విజయవంతంగా అమర్చామని చెప్పారు. తాజాగా ఈమె గర్భం దాల్చడంతో కాన్పును సురక్షితంగా చేశామని తెలిపారు. గైనకా లజిస్ట్ శ్వేత, నియోనెటాలజిస్ట్ గోకుల్‌కృష్ణన్, అనస్థీషియా వైద్యులు చరణ్, దీప్తి, ఆస్పత్రి ఏజీఎం శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



తల్లీబిడ్డతో నారాయణ ఆస్పత్రి వైద్యులు